# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 13-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 170 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లో బస్సులు నడపండి..

3

## రాహుల్ ప్రమాదకర వ్యక్తి

### సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్

న్యూఢిల్లీ,ఆగస్ట్12 ( నిజం చెపుతాం న్యూస్ )

'రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అంటూ..సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన

- ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు
- మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత

సియోల్,ఆగస్ట్12(( నిజం చెపుతాం న్యూస్ )

దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలిపారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు.



ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు.

➤ మిగతా 2వ పేజిలో..



# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన దర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్12 ( నిజం చెపుతాం న్యూస్ )

సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుఫున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ చంకలో పెట్టుకున్న హీటర్

- విద్యుత్ షాక్తో ఓ వ్యక్తి మృతి

ఖమ్మం,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ )

ఒకవైపు ఫోన్ మాట్లాడుతూ.. యథాలాపంగా మరో పని చేపట్టే అలవాటున్న వారికి హెచ్చరిక లాంటి ఘటన ఇది. మొబైల్ ఫోన్ మాట్లాడుతున్న ఓ వ్యక్తి.. అనాలోచితంగా విద్యుత్ హీటర్‌ను చంకలో పెట్టుకోవడంతో షాక్ తగిలి మృతిచెందాడు. ఖమ్మంలో జరిగిన ఈ ఘటనపై మూడో పట్టణ పోలీసు స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక కాల్వ ఒడ్డునున్న హనుమాన్ గుడి సమీపంలో దోనెపూడి మహేశ్‌బాబు (40) కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటారు. ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఆయన ఇంట్లో పెంపుడు కుక్కకు స్నానం చేయించేందుకు వేడినీళ్ల కోసం హీటర్ ఆన్ చేయబోయారు. ఈలోగా ఫోన్ రావడంతో మాట్లాడుతూ.. హీటర్‌ను నీటిలో బదులు చంకలో పెట్టుకుని స్విచ్ ఆన్ చేశారు. దీంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయారు. దగ్గర్లో ఉన్న ఆయన తొమ్మిదేళ్ల కుమార్తె శభన్య భయంతో కేకలు వేస్తూ పరుగెత్తింది. దీంతో అప్రమత్తమైన భార్య దుర్గాదేవి, స్థానికులు మహేశ్‌బాబును ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మహేశ్‌బాబు దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు.

## మెడికో హంతకులను వదిలేది లేదు

- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
- అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
- కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత



కోల్‌కతా,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ ) పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు.

➤ మిగతా 2వ పేజిలో..



## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

➤ మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

### కాంగ్రెస్ 7 నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్

### మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ )

సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలను కున్నారని చెప్పారు.

➤ మిగతా 2వ పేజిలో..

## బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్

### హిందువులు లక్ష్యంగా దాడులు సరికాదంటూ ట్వీట్



అమరావతి,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ )

బంగ్లాదేశ్ పరిస్థితులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్ నుండి ఇటీవల చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను (ఇస్కాన్ / కాళీ మాత దేవాలయం) ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై

➤ మిగతా 2వ పేజిలో..

## గ్రామాలలో గంజాయి లేకుండా చేయాలి

- గంజాయి మరియు బెల్ట్ షాపుల నిర్మూలనకు బూతుల వారిగా కమిటీలు వేయండి
- మండల నాయకులు ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ పర్యవేక్షణ చేయాలి
- పోలీసులే కాదు గ్రామస్తులు చొరవ తీసుకోవాలి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

➤ మిగతా 4వ పేజిలో..

## షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

### కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్

➤ మిగతా 5వ పేజిలో..

# కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన




➢ మొదటి పేజి తరువాయి

ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.

సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు

వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబు

**ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి**

**15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్**

హైదరాబాద్,ఆగస్ట్12 ( నిజం చెపుతాం న్యూస్ )

రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్య్ర వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్య్ర వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# మెడికో హంతకులను వదిలేది లేదు

➢ మొదటి పేజి తరువాయి

కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో విద్యుత్ కోతలు

**పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం**

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్**



హైదరాబాద్,ఆగస్ట్12 ( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్దాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని, ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు

# గొలుసుకట్టు చెరువులకు రక్షణ

- **నాలాల ఆక్రమణల తొలగింపు**
- **చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు**
- **హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

హైదరాబాద్,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ )

గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తున్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విచారణ చేసి ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కిపైగా ఉన్నాయని, హైడ్రా చెరువలను ప్రధానంగా తీసుకుందని, ఎన్‌ఆర్‌ఎస్‌సి నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువు కనుమరుగు అయ్యాయని, చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం అక్రమణలకు గురయ్యాయని, దీంతో చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని, చెరువల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఉంటుందని, ప్రజల నుంచి హైడ్రాకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. 2500 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధిలో ఉందని, దశల వారీగా హైడ్రా పని చేస్తుందని తెలియజేశారు. తొలి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని అని, రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని, మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునర్జీవనం కల్పించడం జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.

# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

➢ మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# రాహుల్ ప్రమాదకర వ్యక్తి

➢ మొదటి పేజి తరువాయి

సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకొని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు' అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'సెబీ' పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. 'ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు? ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు? ప్రధాని మోదీనా? సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా?' అని 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభా ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.

# కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

➢ మొదటి పేజి తరువాయి

'8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా? కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటు న్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా? కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం' అని హరీశ్‌రావు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

➢ మొదటి పేజి తరువాయి

క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని తాను భారతదేశంలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను కోరుతున్నానన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం ప్రార్థిస్తున్నాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కాగా.. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, చట్టగ్రాం నగరాలలో వరుసగా రెండోరోజూ వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. వారికి సంఘీభావంగా వేలాదిమంది ముస్లింలు, విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొన్నారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతంలో నిరసన సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. దాడులను ఖండిస్తూ లండన్, వాషింగ్టన్ డీసీ సహా ప్రధాన నగరాలలో ప్రదర్శనలు నిర్వహించారు. లండన్‌లోని పార్లమెంటు భవనం ఎదుట ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండా, చిహ్నాలతో నిరసన తెలిపారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా శనివారం ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లో బస్సులు నడపండి..

అన్ని మండల కేంద్రాలలో బస్టాండ్లను నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించండి.......... రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించిన గౌరవమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు ఆగస్టు 12 (నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పబ్లిక్ రవాణా కనెక్టివిటీ, ఆర్టీసీ బస్టాండ్ ల నిర్మాణం, నవీకరణ, ఆయా రూట్లలో నడపాల్సిన బస్సుల సంఖ్య, ఆర్టీసీ సంబంధిత విషయాలపై అన్ని మండలాల ముఖ్య నాయకులతో సమావేశం...

నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ని ఆర్టీసీ బస్సులు కావాలి... ఏ ఏ రూట్లో ఎక్కువగా నడపాలి, ఆ రూట్లలో ఏ ఏ సమయాలలో నడపాలి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో ఆర్టీసీ బస్సు స్టాండ్ ల నిర్మాణం నవీకరణ విషయాలపై కూలంకుషంగా మండల నాయకులతో చర్చించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి నియోజకవర్గానికి కావలసిన ఆర్టీసీ బస్ స్టాండ్లు, బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పన, వివిధ రూట్ లలో నడపాల్సిన బస్సులకు సంబంధించి వినతి పత్రం అందజేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..

గౌరవ మంత్రి గారికి విన్నవించిన అంశాలలో...

??మునుగోడు, చండూరు, మర్రిగూడ,చౌటుప్పల్ బస్టాండ్లలో మౌలిక సదుపాయాల కల్పన తో పాటు నవీకరణ పనులు

?నాంపల్లి నారాయణపూర్ మండల కేంద్రాలలో కొత్త బస్టాండ్ ల నిర్మాణం

??నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లలో బస్సు సర్వీస్



ల పునరుద్ధరణ చేయాలని కోరారు...

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 ఆర్టీసీ రూట్ ల వివరాలు...

01.నల్గొండ - మాల్ వయా మునుగోడు చెల్లేడు గట్టుపల్ శివన్నగూడ మర్రిగూడ...

02.దేవరకొండ - యాదగిరిగుట్ట వయా మల్లపు రాజు పల్లి నాంపల్లి మర్రిగూడెం గట్టుప్పల్ జనగాం నారాయణపూర్ చౌటుప్పల్ వలిగొండ భువనగిరి

03.ఇబ్రహీంపట్నం- గుర్రంపోడు వయా లోయపల్లి శివన్న గూడెం మర్రిగూడెం దామెర నాంపల్లి

04.నార్కెట్పల్లి - దేవరకొండ వయా బ్రాహ్మణ వెల్లంల, మునుగోడు చండూరు పెద్దాపురం నాంపల్లి పసునూరు మల్లేపల్లి 05.నల్గొండ - ఇబ్రహీంపట్నం వయా మునుగోడు కొంపల్లి వెలమకన్నె గట్టుప్పల్ శివన్న గూడెం లోయపల్లి 06.దేవరకొండ - హైదరాబాద్ వయా పాల్వాయి రేవల్లి గట్ల మల్లేపల్లి, నాంపల్లి మర్రిగూడెం మాల్ 7.ఇబ్రహీంపట్నం - నారాయణపూర్ వయ కడీల బాయి తండా, తూంబాయి తండ, వెంకం బావి తండా

08.నార్కట్పల్లి - శ్రీశైలం ( ఎక్స్ప్రెస్) వయా నార్కెట్పల్లి చిట్యాల మునుగోడు చండూరు నాంపల్లి డిండి

09.నల్గొండ - దేవరకొండ వయా మునుగోడు చండూరు గుంద్రపల్లి చామలపల్లి వెంకటంపేట్ మల్లేపల్లి

10.నల్గొండ - చౌటుప్పల్ వయా మునుగోడు పలివెల కిష్టాపూర్ వెలిమినేడు

11.పలివెల - హైదరాబాద్ పలివెలలో నైట్ హాల్ట్ చేసి ఉదయం 5 గంటలకు

2.ఇబ్రహీంపట్నం - కమ్మ గూడెం( మర్రిగూడెం ) వయా ఇబ్రహీంపట్నం మాల్ మర్రిగూడెం వట్టిపల్లి దామర భీమనపల్లి కమ్మగూడెం నేరెళ్లపల్లి చండూరు 13.దేవరకొండ - యాదగిరిగుట్ట వయా నాంపల్లి చండూరు మునుగోడు చిట్యాల భువనగిరి14.నల్గొండ - మాల్ వయా నల్గొండ కనగల్ చండూరు నాంపల్లి మర్రిగూడ మాల్

15.నల్గొండ - చిట్యాల వయా మునుగోడు సింగారం ఊరుకోండి తాళ్ల వెళ్ళాంల

16.నల్గొండ - మునుగోడు వయా దోమలపల్లి కాల్వపల్లి పులిపల్పుల జనస్తాన్పల్లి

17.దిల్సుక్ నగర్ - నారాయణపూర్ ( నైట్ హాల్ట్ ) వయా చేరిగూడెం చిమ్మిరియాల గుడిమల్కాపురం నాలుగు ట్రిప్పులు 18.దిల్సుక్ నగర్ - గట్టుప్పల్ ( నైట్ హాల్ట్ ) రెండు ట్రిప్పులు

19.నల్గొండ - చౌటుప్పల్( గుజ్జ నైట్ హాల్ట్ ) వయా మునుగోడు పలివెల గుజ్జ కోతులారం చౌటుప్పల్

20.నల్గొండ - హైదరాబాద్ వయా చండూరు శివన్న గూడెం మర్రిగూడెం మాల్ మూడు ట్రిప్పులు 21.దిల్సుఖ్నగర్ - చండూరు వయా శివన్న గూడెం లోయపల్లి కేవీ పల్లి లెంకలగూడెం...

## దేశ జనగణనలో బీసీ కుల గణన జరగాలి, బీసీ డిమాండ్స్ డే బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 12(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు ప్రజా వాణి కలెక్టర్ కార్యాలయంలో ఏవో జగన్ కు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్లెం కృష్ణ ఏషాల అశోక్ లు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం దేశ జనగణనలో బీసీ కుల గణన జరపాలని చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రెండు లక్షల రూపాయల కోట్లతో బీసీ సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు జరపాలని యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో బీసీ కులగణన జరపాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేయాలి, దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి, బీసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రీయంబర్స్మెంట్ పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జల్ది రాములు అన్యమైన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రునికి బియ్యం అందజేత



ఆలేరు ఆగస్టు 12 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ 1987- 88 ఎస్ఎస్సి క్లాస్మేట్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు అతి చిన్న వయసులో మరణించారు. ఈ సంధర్భంగా మామిడాల రమేష్ వారి భార్య రజిత, కుమారులు మామిడాల భరత్, సంపత్ కుటుంబ సభ్యులకు సోమవారం నాడు 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విశ్వనాథం గౌడ్,ప్రధాన కార్యదర్శి గడ్డం సిద్ధులు,మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య,మామిడాల అశోక్ ,కార్యవర్గ సభ్యులు పరుష. బంగారయ్య,గంధమల్ల ఆంజనేయులు,గుండె యాదగిరి,మామిడాల గణేష్,మామిడాల మధు, విట్టల్,భాను,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వతంత్ర అమరవీరులకు జోహార్లు





మునుగోడు ఆగస్టు 12 (నిజం చెపుతం): ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్ర సందర్భంగా మునుగోడు మండల అధ్యక్షులు పెంబల జానయ్య మండల కమిటీ మరియు యాత్ర ఇన్చార్జ్ ఖమ్మం పార్టీ నరసింహ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతబట్టి వీధి వీధిలో స్వతంత్ర అమరవీరులకు జోహార్లుతెలుపుతూ ర్యాలీ తీయడంజరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, హాజరు కావడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు ముగుదాల శంభో, అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు చొల్లేటి బ్రహ్మాచారి, ఏర్పుల క్రాంతి, జీడిమెట్ల జానీ, దోటి శేఖర్, మండల అధికార ప్రతినిధి మేక మాధవరెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శంకర్, పందుల నరేష్, పేరుమల్ల రాము, దాం విష్ణు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, బూత్ అధ్యక్షులు వేముల శ్రీరంగం, మేడి పెద్దలు, పూలే వెంకటేశ్వర్లు, ఈదులకంటి మారయ్య, కల్వకుంట్ల లింగస్వామి, జింకల నాగరాజు, ఈద రాము తదితరులు పాల్గొన్నారు...

## అఖిలభారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులుగా చినుకాని మల్లేష్ యాదవ్
ఉపాధ్యక్షులుగా ఎర్రసాని సతీష్ యాదవ్
ప్రధాన కార్యదర్శిగా మార్గం నరసింహ ఏకగ్రీవ ఎన్నిక

చౌటుప్పల్,ఆగస్టు12 (నిజంచెపుతాం):

అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల నూతన కమిటీని రాష్ట్ర నాయకులు అయోధ్య యాదవ్,చిలుకల శ్రీనివాస్ యాదవ్,నల్ల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున దేవస్థానంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చినుకాని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఎర్రసాని సతీష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్,ఈడ్డుల మస్తాన్ యాదవ్, గుండెబోయిన సత్యనారాయణ యాదవ్,దేశబోయిన యాదయ్య యాదవ్, గుండెబోయిన ఇస్తారి యాదవ్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శులుగా

మార్గం నరసింహ యాదవ్,గంగనబోయిన వెంకటేశ్ యాదవ్ ను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎర్రగోని శ్రీనివాస్ యాదవ్,దంటిక శంకర్ యాదవ్,రేక పాపయ్య యాదవ్, మెండే మల్లేష్ యాదవ్,పాక రమేష్ యాదవ్,ఎర్రగోని బాలమల్లు యాదవ్ ను ఎన్నుకోగా కోశాధికారిగా బక్కతట్ల యాదగిరి యాదవ్ ను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా బోయిని యాదయ్య యాదవ్, తోటకూర శ్రీశైలం యాదవ్,మాముడాల మల్లేష్ యాదవ్,నల్ల బాలరాజు యాదవ్,భూతం అంజయ్య యాదవ్, గుడ్డేటి నరసింహ యాదవ్,నూనె వెంకటేష్ యాదవ్,గోపన బోయిన అనిల్ యాదవ్,సిరగోని రాజ్ కుమార్ యాదవ్, ఆవుల శంకర్ యాదవ్,పాక వెంకటేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల కమిటీలో స్థానం కల్పించినందుకు యాదవ సంఘం రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తామని యాదవుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

## ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు.



తుర్కపల్లి, ఆగష్టు 12(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్ బి ఎస్ కే ( రాష్ట్రీయ బాల శ్వస్త్య కార్యక్రమం) లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు

ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే డాక్టర్లు మహాలక్ష్మి,మధు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజూష రాణి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ సెక్షన్ లీడర్ గా నరేష్ గౌడ్ ఎన్నిక.



తుర్కపల్లి, ఆగష్టు 12(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ సెక్షన్ లీడర్ గా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఆరే నరేష్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల నరసింహ్మ



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 12 (నిజం చెపుతాం):మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల నరసింహ్మ.

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనకు ఎదురు నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలంగాణలో శక్తివంతమైన నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ ప్రభుత్వ నాయకత్వంలో తమదైన ముద్ర వేశారని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల నరసింహ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గంజాయి లేకుండా చేయాలి

- గంజాయి మరియు బెల్ట్ షాపుల నిర్మూలనకు బూతుల వారిగా కమిటీలు వేయండి
- మండల నాయకులు ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ పర్యవేక్షణ చేయాలి
- పోలీసులే కాదు గ్రామస్తులు చొరవ తీసుకోవాలి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి



చౌటుప్పల్,ఆగస్టు12 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలను కుంట్ల గూడెం గ్రామస్తులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసంలో కలిసి గ్రామ అభివృద్ధి మరియు గ్రామంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రతి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తూనే గ్రామా అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ కమిటీల ద్వారా గంజాయి నిర్మూలన,బెల్ట్ షాపుల నిర్మూలన చేస్తూనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్థులను కోరారు.ఈ గ్రామాభివృద్ధి కమిటీల ద్వారానే గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కమిటీలలో చిత్తశుద్ధితో పనిచేసే మహిళలు, పురుషులు ఉండేలా చూసుకోవాలన్నారు.గ్రామంలో గంజాయి ఎక్కువగా అవుతుందని శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా వెంటనే పోలీస్ అధికారులకు ఫోన్ చేసి గంజాయిని అరికట్టాలని ఆదేశించారు.పోలీసులు ఒక్కరే పనిచేస్తే సరిపోదని గంజాయి,బెల్ట్ షాపుల నిర్మూలన విషయాలలో గ్రామస్తులు కూడా చొరవ చూపించాలని కోరారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుంటూనే కలిసికట్టుగా గంజాయిని బెల్ట్ షాపులను నిర్మూలించాలన్నారు.

## నియోజకవర్గంని ఎమ్మెల్యే అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారు -పోల గాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 12(నిజం చెపుతాం). మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారిని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారిని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగానే వెంకటేష్ గౌడ్ కలవడం జరిగినది మంత్రిగారిని కలెక్టర్ గారిని ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో తక్కెళ్ళపాడు నుండి రాయిని పాలెం వరకు మూసి కాలువ సిసి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగినది మా పక్కనే ముసి పోతున్నందున లిఫ్ట్ వేస్తే జాల్వాయి తండా రాయినిపాలెం ములకల కాలువ రైతులు మేము టేలెండు ప్రాంతంలో ఉన్నాము చివరి భూములకు నీరు అందక రైతులు తీవ్ర బాధలు పడుతున్నారు కనుక తక్షణమే ముసికాలువ సిసి చేపించి లిఫ్ట్ మంజూరు చేస్తే సన్న చిన్న కార్ రైతులు కొన్ని వేల కుటుంబాలు బాగుపడతాయి వేళ్ళ ఎకరాలు సేద్యం అవుతాయి అని వివరించడం జరిగినది ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే గారు అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారని కోరడం జరిగినది.

## సమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర మరువలేనిది




కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ

ఘనంగా డా.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 12 (నిజం చెపుతాం)

సమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర మరువలేనిదని, అవి ఆధునిక దేవాలయాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. డా.ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా కళాశాల గ్రంథ పాలకులు పి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డా.ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల సీనియర్ అధ్యాపకులు భీమార్జున రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని, ఆయన సూచించిన పద్ధతులను ఇప్పటికీ భారతదేశంలోని అనేక గ్రంథాలయాలు పాటిస్తున్నాయని తెలిపారు. ప్రపంచలోని ప్రతి మార్పుకూ, జరిగిన ప్రతి ఉద్యమానికి గ్రంథాలయాలు ఊపిరి పోసి,ముందుకు తీసుకెళ్లి, సామాజిక పరిణామాలకు కారణమయ్యాయని, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది, ఉద్యోగ సాధనలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగ పరచుకొని భవిష్యత్తులో గొప్ప స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 91-92, పదవ తరగతి పూర్వవిద్యార్థులు పాఠశాలకు మెటీరియల్ బహుకరణ..



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు12(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 91-92 ఎస్ ఎస్ సి,పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలకు టేబుల్స్,కార్పెట్స్,స్టేజి బ్యాగ్రౌండ్ మెటీరియల్స్ పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి,కి సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో జాక్కిడి చంద్రా రెడ్డి,జక్కిడి వెంకట్ రెడ్డి,ఉప్పల శ్రీనివాసులు,దేశగోని కృష్ణ,గూడూరు ఇంద్ర సేనారెడ్డి,ఎండి ఫెరోజు ఖురేషి,మహేశ్వరం సంజీవ,ఎర్రోళ్ల గాలయ్య, చిలివేరు అంజయ్య,దూసరి నారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## 62 వేల మంది స్త్రీలు గర్భాశయ క్యాన్సర్ ద్వారా ప్రతి సంవత్సరం తను చాలిస్తున్నారు-డాక్టర్ జీవనజ్యోతి




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 12 (నిజం చెపుతాం)

ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రధానంగా రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లతో బాధపడుతున్నారని నల్లగొండ స్త్రీ వ్యాధి వైద్య నిపుణులసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్షురాలు డాక్టర్ జీవన జ్యోతి తెలిపారు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ లో ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపి అండ్ క్లినికల్ పథాలజీ అనుబంధ నల్లగొండ గైనకాలజిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కాల్పోస్కోపి వర్క్ షాప్ లో ఆమె పాల్గొని మాట్లాడారు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా వచ్చే జబ్బులు వాటి నివారణపై వర్క్ షాప్ లో అవగాహన కల్పించారు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లను వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్ష ఇరవై రెండు వేల మంది మహిళలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అందులో 62 వేల మంది తనువు చాలిస్తున్నారని చెప్పారు 2030 నాటికి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లను నివారించాలన్న ఆశయంతో ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపీ అండ్ క్లినికల్ పథాలజీ పనిచేస్తుందన్నారు తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించినట్లయితే వ్యాధి బారిన పడిన మహిళలు చికిత్స ద్వార సాధారణ జీవితం గడపవచ్చన్నారు వర్క్ షాప్ లో నల్లగొండ స్త్రీ వ్యాధి వైద్య నిపుణుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆర్ మంజుల కార్యదర్శి డాక్టర్ రాజేశ్వరి ప్రవీణ్ ఇండియన్ సొసైటీ ఆఫ్ కాల్పోస్కోపీ అండ్ క్లినికల్ పెథాలజీ (ఐ ఎస్ సి సి పి )అధ్యక్షురాలు డాక్టర్ లీల కామినేని మెడికల్ కాలేజ్ హెచ్ ఓ డి డాక్టర్ ప్రసన్న లత జ్యోతి హాస్పిటల్ డాక్టర్ అమూల్య తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి రాజాపేట ఎస్సై ఉపేందర్ యాదవ్




రాజపేట,ఆగస్టు12(నిజంచెపుతాం)నెమిల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సోమవారం రాజపేట పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పాఠశాలలో గతంలో శిక్షణ పొంది సైబర్ అంబాసిడర్లుగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో వారి అనుభవాలను చెపించారు. ఈ సందర్భంగా రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన వాటి నుండి ఎలా తప్పించుకోవాలి బాల్యవివాహాల,పట్ల చైనీస్ స్నాచింగ్,మహిళలపై జరిగే వేదింపులు నిరోధం మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్,ఎం శ్రీనివాస్ రెడ్డి, యస్.వీరస్వామి,మహిపాల్ రెడ్డి, పి. సరోజ,ఏ.ఎస్ ఐ. మైసయ్య,పోలీస్ సిబ్బంది శ్రీనివాస్,రవికుమార్ పాల్గొన్నారు.

## జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో.. అమృత్ సర్ (పంజాబ్) జాతీయ ఓబీసీల మహాసభలు, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.



స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాము

యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 12(నిజం చెపుతాం)

అమృత్సర్ (పంజాబ్) రాష్ట్రంలో జరుగు జాతీయ ఓబీసీ 9వ మహాసభలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ 9వ మహాసభ నిర్వచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా నలుమూలల నుండి ఓబిసి అంతా ఆగస్టు 6వ తారీకు ఢిల్లీకి చేరుకొని అక్కడి నుండి అమృత్సర్ కు బయలుదేరి జాతీయ ఓబీసీ మహాసభలు విజయవంతంగా ముగిసిన అనంతరం వారు మీడియాతో.. మాట్లాడుతూ...తెలంగాణలో బీసీ కుల గనణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ,ఢిల్లీలోని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ముందు బీసీ నాయకులు ధర్నా చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం,తెలంగాణలో కుల గణన చేపట్టాలని వారు డిమాండ్ చేసామని. బీసీలకు అన్యాయం జరుగుతే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరవకృష్ణ గౌడ్,కార్యనిర్వహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మను మంజరి,జాతీయ యువజన అధ్యక్షులు, కనకాల శ్యామ్ కురుమ, జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త, నరసింహ స్వామి వరికుప్పల మధు,గూడూరు భాస్కర్, సాంబేష్,అశోక చారి సత్యం,ఉద్యోగ సంఘాల నాయకులు చంద్రశేఖర్ గౌడ్,రవీందర్, భూమయ్య, బసవరాజ్, విశాల్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు. జాతీయ యువజన అధ్యక్షులు, కనకాల శ్యామ్ కురుమ, జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త, నరసింహ స్వామి గూడూరు భాస్కర్, సాంబేష్,అశోక చారి సత్యం,ఉద్యోగ సంఘాల నాయకులు చంద్రశేఖర్ గౌడ్,రవీందర్, భూమయ్య,బసవరాజ్ విశాల్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి కోసం స్థల పరిశీలన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల, కలెక్టర్




యాదగిరిగుట్ట,ఆగస్టు12(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో 64 వసర్వే నెంబర్ లో మెడికల్ కాలేజి కోసం ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,కలెక్టర్ హన్మంత్ కె జెండగే తో కలసి సోమవారం భూమిని పరిశీలించారు.మెడికల్ కాలేజి కి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు.వీరితో పాటు ఆర్డీవో అమరేందర్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ ఇతర అధికారులు,స్థానికులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే పెంటయ్య గౌడ్

రాజాపేట,ఆగస్టు12 (నిజం చెపుతాం)




రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గొలుసుల శ్రీను ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ వరామర్శించి రూ 5000 ఆర్థిక సాయం అందజేశారు చేశారు.ఈ కార్యక్రమంలో డొంకేన భాస్కర్,కలకుంట్ల సంపత్,కటకం గణేష్,బత్తెం అశోక్,బత్తెం సాయి,బత్తెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

రాజాపేట,ఆగస్టు 12(నిజంచెపుతాం)

రాజాపేట ఉన్నత పాఠశాల యందు ఎస్ఎస్సి 1991-92 బ్యాచ్ వాళ్ళందరూ కలిసి తోటి మిత్రుడు మహమ్మద్ రహీమొద్దీన్ కు సోమవారం ఆర్థిక సాయం అందించి మనోధయాన్ని కల్పించారు. ఆర్థిక పరిస్థితి బాగలేనందున తోటి మిత్రులు సేకరించిన మొత్తం రూ 25,000 నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత 13 సంవత్సరాలుగా 1991-92 పదవ తరగతి బ్యాచ్ తరపున వివిధ సేవ కార్యక్రమాల గురించి స్నేహితులు చర్చించినారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !




హైదరాబాద్, ఆగస్టు 12 ( నిజం చెపుతాం న్యూస్ )
ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

# గిరిజన నేతలపై కక్షసాధింపులు

**ఇక పోరాటమే శరణ్యమన్న సోరేన్ !**

రాంచీ,ఆగస్ట్12(( నిజం చెపుతాం న్యూస్ )
జైలునుంచి విడుదలయిన సందర్భంగా తన చేతిపై వేసిన జైలు ముద్రను చూపిస్తూ..ఇటీవల జార్ఖండా సిఎం హేమంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీ, దళిత నేతలపై మోడీ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. ఇక తన పోరాటం దీనికి వ్యతిరేకంగానే సాగుతుందని అన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు అధికారానికి దూరంగా ఉండేలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. అయితే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు.



ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, తెలిపారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷–తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. నిజానికి కుంభకోణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం…కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి, దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. హేమంత్ సోరేన్ చివరకు న్యాయ పోరాటం ద్వారా బెయిల్ తెచ్చుకున్నారు. జగన్, కెసిఆర్‌లతో పోలిస్తే హేమంత్ చేసిన నేరాలు పెద్దవేమీ కాదు. కఇదంతా కేవలం రాజకీయ దుర్బుద్ధితో చేసిందని హేమంత్ తాజాగా ఆరోపించారు. దీనిని రాజకీయంగానే పోరాడుతామని అన్నారు.


# షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

**కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్**

న్యూఢిల్లీ,ఆగస్ట్12(( నిజం చెపుతాం న్యూస్ )
బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ' మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహితురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో
ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్ధమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. 'మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదు' అని శశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామీ లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీ నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు





సికింద్రాబాద్, ఆగస్టు 12 ( నిజం చెపుతాం న్యూస్ )
సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బి.జె.ఆర్ నగర్ లో ఉన్న శ్రీ గణపతి శ్రీ నల్ల పోచమ్మ ముత్యాలమ్మ ఆలయ బోనాల ఉత్సవాల సందర్భంగా షెడ్యూల్ కులాలకు పరిరక్షణ సంఘం సనత్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు, బి.జె.ఆర్ నగర్ నాయకుడు రాపాక అశోక్, రాపాక సాయిల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఈ ఆలయానికి రావడం చాలా సంతోషంగా ఉందని భక్తిశ్రద్ధలతో ఐక్యతతో బస్తీ వాసులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హక్కుల పరిరక్షణ సంఘం నగరు ఉపాధ్యక్షుడు కుర్మ మహేందర్, డివిజన్ అధ్యక్షుడు గోవర్ధన్, ఆలయ అధ్యక్షుడు వెంకన్న, కిషన్, తో పాటు బస్తీ నాయకులు కే.శంకర్,వై.శ్రీనివాస్,వై.యాదగిరి,పి.సురేష్,పి.వినయ్,శివ కుమార్,శ్రవణ్ కుమార్,ఓ.రాజు,ఓ.మహంకాళి తదితరులు ఉన్నారు.

# ఫతేనగగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి...

**దశలవారీగా నిధులు కేటాయిస్తామన్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్...**




కూకట్‌పల్లి, ఆగస్టు 12 (( నిజం చెపుతాం న్యూస్ )
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో మిగిలిన రోడ్ల కొరకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో గౌతమ్ నగర్ సమీపంలో స్మశానవాటిక లో పెండింగ్ లో ఉన్న పనుల కొరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలోని రోడ్ల నిర్మాణానికి భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీ, దీన్ దయాల్ నగర్, జవహర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ ఎయిర్ ఫోర్స్కు అనుకుని ఉన్న రోడ్డు, స్మశాన వాటిక లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. అనంతరం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్లో ఉన్న పనులను దశలవారీగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, నశుఖాన్, భాగ్య, డేవిడ్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**చేజారిన నకిరేకల్ మున్సిపాలిటీ**

నల్లగొండ,ఆగస్ట్12( నిజం చెపుతాం న్యూస్ )
నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగ వేసింది. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. వారిలో 16 మంది అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకరేకల్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో నకిరేకల్ మున్సిపల్ పీఠం హస్తం పార్టీకి దక్కుతుంది. ఎమ్మెల్యే వేముల వీరేశం అవిశ్వాసంలో చక్రం తిప్పాడు. త్వరలోనే నకలిరేకల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త ఛైర్మన్ ఎన్నిక కానుంది.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 12 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని 4 వార్డులో గత కొన్ని రోజులుగా త్రాగునీడు రావడంలేదని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఎమ్మార్వో ఛాంబర్ లో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. త్రాగునీరు పైపులైన్లను మరమ్మత్తులు చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కాటమయ్యకు సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోట రామస్వామి, మహిళలు త్రివేణి, నాగమ్మ, సోమలక్ష్మి, నాగమ్మ, వెంకన్న, రామగిరి వెంకన్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి విజయాలకు చేరుకోవాలి



కోదాడ, ఆగస్టు 12 (నిజం చెపుతాం)

కోదాడ బోటనీ ఎంట్రన్స్ లో 2వ ర్యాంకు పొందిన విద్యార్థిని సౌమ్యకు అభినందన.విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి విజయాలకు చేరువ కావాలని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలా కుమారి అన్నారు. సోమవారం కళాశాలలో పీజీ సెట్స్లో బోటనీ సబ్జెక్ట్ లో రెండవ ర్యాంకు పొందిన పి. సౌమ్య ను అధ్యాపకులతో కలిసి మెమొంటో శాలువాతో సత్కరించి అనంతరం ప్రిన్సిపాల్ నిర్మల కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని అన్నారు. పోటీ పరీక్షల్లో విజేతలుగా మారుతున్న విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలలోనే చదివిన వారే అన్నారు. విద్యార్థులు సామాజిక స్ఫూర్తితో ముందుకు సాగి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకులు ఏ.రాజు, అధ్యాపకులు చందా అప్పారావు, బి. సైదిరెడ్డి, శ్రీలత, సత్యవాణి,మాతంగి యాకుబ్ ఫ్రాన్సిస్, పి సైదులు,ఎస్.ఎం రఫీ టీ రాజు, బి రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా



కోదాడ, ఆగస్టు 12 (నిజం చెపుతాం)

కోదాడ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథ్ 132వ పుట్టినరోజుని పురస్కరించుకొని స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో నేషనల్ వైబ్స్ రియన్స్ డే ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్. నందిగామ నిర్మలా కుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సోషల్ మీడియాలో కాలక్షేపం చేయకుండా కళాశాలలోని గ్రంథాలయంలోని పుస్తకాలను మరియు డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ అధికారి మాతంగి యాకూబ్, అధ్యాపకులు అప్పారావు, సైదా రెడ్డి, రఫీ, సత్యవాణి, శ్రీలత, ఫ్రాన్సిస్, సైదులు, భవాని, రమా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి న్యాయం జరగాలి... పిల్లి బలరాముడు

ఆగష్టు 12, (నిజం చెపుతాం ప్రతినిధి) :

మండల కేంద్రమైన గోకవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ న్యాయవాది పిల్లి బలరాముడు మాట్లాడుతూ 12 రోజుల క్రితం గోకవరం మండలం వీర్లంక పల్లి గ్రామంలోని దళిత యువకుడు పైడిమల్ల చిన రాజు పై అదే గ్రామానికి చెందిన అల్లాడి నాగేశ్వరరావు అనే వ్యక్తి మారణాయుధంతో దాడి చేశారని దీనంతటికీ కారణం తన భూమిని అల్లాడి నాగేశ్వర రావు, అన్యాయంగా ఆక్రమించుకున్నాడని దీనిపై నిలదీసిన చినరాజు ై కక్షపూరితంగా కుల అహంకారంతో దాడి చేశాడని, తీవ్ర గాయాలైన బాధితుడు ఫిర్యాదు చేసిన నిందితుడిని అరెస్ట్ చేయడంలో పోలీసులు కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని,మరో రెండు రోజుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపించకపోతే దీనికి సంబంధించిన పోలీస్ అధికారులు ఎవరిని విడిచి పెట్టేది లేదని వాళ్ళ మీద కేసులు నమోదు చేస్తామని న్యాయవాది పిల్లి బలరాముడు హెచ్చరించారు.అదేవిధంగా నాలుగు సంవత్సరాలుగా తమ భూమి కోసం తిరుగుతున్న పైడిమల్ల రాజుకు సరైన న్యాయం చేసి ఉంటే ఇలా భౌతిక దాడి జరిగేది కాదని, ఈరోజు పైడిమల్ల చిన్నరాజు ప్రాణానికి ప్రమాదం ఉందని ప్రముఖ లాయర్ పిల్లి బల రాముడు అన్నారు.

## ఈగా దయాకర్ గుప్త కు సేవా వైభవ రత్నఅవార్డు..



తుంగతుర్తి మండలం లోని ఆర్యవైశ్యులు మేధావులు బంధుమిత్రులు హర్షం

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 12 నిజం చెపుతాం

సూర్యాపేటకు చెందిన ఆధ్యాత్మిక సామాజిక సేవకులు ఈగ దయాకర్ గుప్తాకు సేవ వైభవరత్న అవార్డు వరించింది. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ప్రతి సంవత్సరం హైదరాబాద్ కు చెందిన శ్రీ లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో అవార్డు లు ప్రధానం చేస్తుంటారు.ఆదివారం హరిహర కళ భవన్, సికింద్రాబాద్ లో సూర్యాపేట కు చెందిన ఈగా దయాకర్ గుప్త అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లలితా కళా సమితి, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు, రెండు తెలుగు రాష్ట్రము ల తో పాటు పలు రాష్ట్రములలో ఆధ్యాత్మిక, సామజిక సేవలు అందించిన సుమారు 120 మందికి సేవా వైభవ రత్న అవార్డులను ప్రధానం చేసి స్వర్ణ కంకణం, మెమెంటో, అవార్డు సర్టిఫికెట్, మెడల్, శాలువా తో సత్కరించి నట్టు తెలిపారు.నా సామజిక సేవను గుర్తించి సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం చేసినందుకు శ్రీ లలితా కళా సమాఖ్య వారికి ధన్యవాదములు తెలిపారు, ఈ అవార్డు పొందినందుకు సమాజానికి ఇంకా సేవ చేసే భాధ్యత పెరిగిందని తెలిపారు.. అవార్డు పొందటం తుంగతుర్తి మండలంకు చెందిన ఆర్యవైశ్యులు, మేధావులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు

## అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు: అనంత ఎస్పీ మురళీకృష్ణ



నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్ట్ నాగేంద్ర ఆగష్టు 12

సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం జిల్లా ఎస్పీ మురళీకృష్ణ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. ఆలోచించి పోస్టులు పెట్టాలని సూచించారు. మతపరమైన, రాజకీయ, వ్యక్తిగత, ఇబ్బందికరంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు వెల్లడించారు.

## వృద్దులకు నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు.



పార్వతీపురం ఆగష్టు 12, (నిజం చెపుతాం ప్రతినిధి) : కురుపాం , గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరం లలో అలానే ముఖ్యమంత్రి నేత్ర కేంద్రము లలో నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలు లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం సోమవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి అనీల్ నీరుకొండ కంటి ఆసుపత్రి , తగరపువలస కి తరలించి మంగళవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొళ్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అందత్వ నివారణ సంస్థ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమం లో కంటి వైద్య సహాయకులు మాలిక, ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.



అనంతగిరి ,ఆగస్టు 12 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామం పల్లె దవాఖానా లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు డెంగీ జ్వరం, జలుబు, దగ్గు , బీపీ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ లక్ష్మి ప్రసన్న , గ్రామ ఇంఛార్జి ఏ ఎన్ ఎమ్ మంగ, ఆశా వర్కర్ లు మరియమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు

## సచివాలయం.. సమస్యల వలయం



ఏలూరు ఆగస్టు 12 (నిజం పత్రిక ప్రతినిధి): ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలులోని ప్రధాన సచివాలయాలకు భవనాలు నిర్మించినా సమస్యలు వేధిస్తున్నాయి. భీమడోలు సచివాలయాల ప్రాంగణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నూతన భవనాలు నిర్మించిన ఈ సచివాలయ భవనాలకు హడావుడిగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రారంభించారు. టాయిలెట్ నిర్మాణం పూర్తి కాకపోయినప్పటికీ,నీటి సౌకర్యం లేకపోయినప్పటికీ టాయిలెట్లకు తలుపులు లేకపోవడంతో మరుగుదొడ్లు వినియోగించడానికి సిబ్బంది ఇక్కట్లు ఏదురుకుంటున్నారు. సిబ్బంది వినియోగించడానికి సమస్యలు ఎదురవు తున్నాయి.నీటి వసతి లేక గత రెండేళ్లుగా పక్క సచివాలయం భవనంలోని ఇతర మరుగుదొడ్లను వినియోగిస్తున్నారు.

## రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి



ఆగష్టు 12, (నిజం చెపుతాం ప్రతినిధి) :

రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని

ప్రత్యమ్యాయంచూపించకుండాపాలిటెక్నిక్ కాలేజీని తొలగించాలనే నిర్ణయం సరైంది కాదని, పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఆర్డీవో స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరంపి డిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి .సిద్దు మాట్లాడుతూ రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2014లో కృత్తివేంటి పేర్రాజు పంతులు ఎండోమెంట్ భవనంలో క్లాసులు ప్రారంభించారని. ఆనాడు సుమారు 400 మంది విద్యార్థులు ఉండేవారిని. ఈ గవర్నమెంట్ కాలేజీలో సౌకర్యాలు లేక ఏఐసిటి నిబంధనలు అమలు చేయక సీట్లు తొలగించుకున్నారని, క్రమేపి సీట్లు తగ్గుతూ వస్తున్నాయని.ఇప్పుడే 120 మంది విద్యార్థులు ఉన్నారని కనీసం తాగడానికి కూడా వాటర్ లేదని, విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేవని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో ఇప్పుడు 120 సీట్లు ఉన్నాయని. సరేనా సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు లేక, బోధన అధ్యాపకులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు బోధన అధ్యాపకుల ఒక్క పోస్టు కూడా పర్మినెంట్ లేక డిప్యూటేషన్ బోధన అధ్యాపకులు పనిచేస్తున్నారు. మరోపక్క అధికారులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని తొలగించి అదే ప్లేస్ లో డిగ్రీ కాలేజీ తరగతి గదులను నిర్మాణం చేయాలని చూస్తున్నారని. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఉన్న స్థలం కృతివేంటి పేర్రాజుపంతులు ఎండోమెంట్ ట్రస్ట్ చెందిన ఆస్తిని , ప్రభుత్వం డిగ్రీ కాలేజీకి జూనియర్ కాలేజీ గ్రౌండ్ పక్కన ఐదు ఎకరాల స్థలం కేటాయించిందని. అయినా కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎండోమెంట్ భవనంలోనే తరగతుల నిర్మాణం చేస్తున్నారని, పాలిటెక్నిక్ కాలేజీకి అగ్రహారంలో 4:30 ఎకరాల్లో 10 సంవత్సరాల నుంచి పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణం చేస్తున్నారని,నేటికీఅదిపూర్తికాలేదని ఆ భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలనిప్రభుత్వాన్నిడిమాండ్చేశారు.రామచంద్రపురంపాలిటెక్నిక్కాలేజ్ దగ్గర నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. ఆర్డీవో స్పందనలో ఏవో కి వినతిపత్రంఅందించారు ఈకార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ పి. డి ఎస్ .యు నాయకులు కే. నవీన్ కుమార్, సాయిరాం, డి .ఆదిత్య, బి. తేజ సాయిరాం, పి తేజ ,భీమేష్ మౌనిక, భార్గవి, హర్షిని తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మరణించిన వారి కుటుంబాలకు బియ్యం వితరణ



ఇల్లంతకుంట ఆగష్టు12, (నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల జవహరిపేట గ్రామంలో పోతూరి బాబు గుండెనొప్పితో ఆకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీ బియ్యం అందించి, జంగపెల్లి పోశవ్వ చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీ బియ్యం అందించి, రేపాక గ్రామంలో మీసాల లావణ్య ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీ బియ్యం అందించి, గుండెకారి రాధవ్వ చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కే జి బియ్యం బస్తాలు ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి, ఈ సహాయ సేవాలలో బొల్లారం. రాంసాగర్, గజ్జల శ్రీనివాస్, అంతగిరి అనిల్, ఎల రాజు, మీసాల కనకరాజు, పండుగ శంకర్, కోమటిరెడ్డి అనిల్, కాంపెల్లి బాపు, చీపెల్లి బాబు, చీపెల్లి మోహన్, పోతూరి ప్రశాంత్, చీపెల్లి మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 12 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): కల్వకుర్తి మండలం పరిధిలోని తర్నికల్ గ్రామ పంచాయతీకి చెందిన ఎడ్ల వెంకటయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెల్సుకుని మృతుడి భార్య ఎడ్ల బాలమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ಡ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం %ಡ% బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల మాజీ కో- ఆప్షన్స్ సభ్యులు రుక్కుమ్దీన్, వెంకట రత్నం,పరుషారాములు,తిరుపతయ్య,కృష్ణ అర్జున్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో జమ్మి మల్లేష్




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మొదటిసారి బరిలో మీ ముందుకు వస్తున్నాను సీరియల్ నెంబర్ 2 పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను. నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోయి మీ సమస్యను పరిష్కరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా పనిచేస్తానని మీ అందరికీ అందుబాటులో ఉంటానని కోరుకుంటున్నాను. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశానుసారం నేను యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్నాను. రేవల్లి మండలంలోని అన్ని గ్రామాల యువకులు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ విత్ ఐవైసీ ఆప్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోగలరని నా యొక్క మనవి.

## జిల్లాలోని మున్సిపాలిటీల్లో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

బ్యూరో 12 ఆగస్టు ( నిజం న్యూస్ ) : జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో మంజూరు అయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా మున్సిపాలిటీ లలో టి .యు. ఎఫ్. ఐ.డి.సి., ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరు అయిన పనులు, ప్రస్తుతం పనుల పురోగతి పై మున్సిపల్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు. సి.సి. రోడ్లు, డ్రైన్ లు, రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వాటిని త్వరితగతిన పూర్తిచేసి టెండర్ పూర్తికాని వాటికి వారం రోజుల్లో టెండర్ పిలవాలని ఆదేశించారు. శాఖా పరమైన అనుమతులు పొందాల్సిన వాటిని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించి అనుమతులు తీసుకోవాలని కార్యనిర్వహక ఇంజనీరు పబ్లిక్ హెల్త్ విజయ భాస్కర్ రెడ్డి ని ఆదేశించారు. పనులు పెండింగ్ లో పెట్టవద్దని, అదే సమయంలో పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ భాస్కర్ రెడ్డి, డి. ఈ లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రోడ్లు భవనాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సత్ఫలితాలు సాధించుటకు పాఠశాలలు పునాదిరాళ్లుగా పనిచేస్తాయి







**- తాత్కాలిక ఆనందాలకు కాకుండా జీవితానికి ఉపయోగపడే చదువుకు ప్రాధాన్యతనివ్వాలి**

**- క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు**

**- సిల్వర్ జూబ్లీ వేడుకల్లో అలరించిన భారతీయ సాంస్కృతిక నృత్యాలు**

కొత్తకోట ఆగస్టు 12 (ప్రభ న్యూస్)బీ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించు విద్యార్థులు సమర్ధవంతమైన సత్ఫలితాలు సాధించడానికి పాఠశాలలు పునాదిరాళ్లుగా పనిచేస్తాయని ఉషోదయ ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అన్నారు. ఎన్నో ఉదయించే విద్యా కుసుమాలను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దిన ఉషోదయ స్కూల్ సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుక సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులకు అధ్యాపక బృందం విద్యార్థులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు భారతీయ సాంస్కృతిక కార్యక్రమాలు అయినా కూచిపూడి భరతనాట్యం వంటి నృత్యాలు.. ముచ్చట గొలిపేలా చిన్నారుల వేషధారణ అందరినీ ఆకర్షించి అలరించాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎందరో విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపేందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉస్మాన్ సార్ ప్రముఖ పాత్ర పోషించి వారి భవిష్యత్తుకు మార్గదర్శకాలు అందించారని అన్నారు. తల్లిదండ్రుల కలలు నెరవేర్చేలా పిల్లల బంగారు భవిష్యత్తుకు మంచి జీవిత ప్రమాణాలు అందించారని అన్నారు. విద్యార్థుల చదువుకు ఏకాగ్రత నిర్దిష్ట అనుసారం జాతీయ రహదారి 44 సమీపంలో చక్కటి వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ సార్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందాలకు, ఆకర్షణకు గురికాకుండా జీవితాంతం ఉపయోగపడే వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కష్టపడి చదవాలన్నారు. మనం ఎంత చదువుకున్నది అన్నది కాదు.. ఆ చదువు మనకెంత సంస్కారం నేర్పిందనేదే ముఖ్యమన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా పాత్ర ఎక్కువ ఉందని వీటికి విద్యార్థులు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి జీవితంలో స్థిరపడే విధంగా మేధాశక్తిని ఉపయోగించాలన్నారు. క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్ని..విద్యార్థుల భవిష్యత్తు గురించి వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని..క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉస్మాన్ సార్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ నగరపాలక సంస్థను డ్రైనేజీ అవుట్లెట్ సమస్య పరిష్కారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్)బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ అవుట్ లేక స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో మేయర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఆ సమస్య పరిష్కారం కొరకు దక్షిణ చర్యలు భాగంగా తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి హిమగిరి కాలనీ పక్కన ఉన్నటువంటి ఆర్టీసీ డిపో వారి రోడ్డు నుండి డ్రైనేజ్ అవుట్లెట్ కలుపుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ వారిని అను మతించాలని కోరిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు..

## మార్కెట్ చైర్మన్గా రైతులకు మరిన్ని సేవలు అందిస్తూ అంచలంచెలుగా ఎదగాలి



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 12 (నిజం న్యూస్): మదనాపురం నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన పల్లెపాగు ప్రశాంత్ కు మిత్ర బృందం వేముల సుధాకర్ రెడ్డి , సంద రామచంద్రయ్య , దాసరి సురేష్ లు ఆయనకు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాసరి సురేష్ మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో కష్టాలు కన్నీళ్లు ఎదురించి సగటు కార్యకర్తల పని చేసిన మీకు.. మి సామర్థ్యాన్ని పెంచి నలుగురికి సాయం అందించే వీలుగా కాంగ్రెస్ పార్టీ మార్కెట్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిందని అన్నారు. పార్టీలో మీ సేవలను గుర్తించి దేశానికి అన్నం పెట్టే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వారి అవసరాలకు అనుకూలంగా మార్కెట్ యార్డ్ లో అన్ని వసతులు కల్పించి రైతుల సంరక్షకునిగా అండగా నిలవాలన్నారు. మార్కెట్ చైర్మన్గా రైతులకు మరిన్ని సేవలు అందిస్తూ అంచలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేముల సుధాకర్ రెడ్డి , సంద రామచంద్రయ్య , దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలు,అవినీతిని గుర్తించి ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందించిన అఖిలపక్ష ఐక్యవేదిక



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 ప్రజలు కట్టిన పన్నులు జనరల్ ఫండ్ గా జామ చేస్తారు కానీ అలాంటి జనరల్ ఫండ్ త్రాగునీటి అవసరాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి కానీ వనపర్తి మున్సిపాలిలో జనరల్ ఫండ్ దారి మల్లుతుందని గుర్తించిన ఐక్యవేదిక ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి పలు అంశాలు గుర్తించిన వాటిపై ఫిర్యాదు చేయడం జరిగింది. మిషన్ భగీరథ నీరు సరఫరా చేసే ఆర్డబ్ల్యూఎస్ లో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం. ప్రజా ప్రతినిధులు కమీషనర్ ఇళ్లల్లో మున్సిపల్ సిబ్బందిని వాడుకోవడం చట్టవిరుద్ధమని,ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించిన ఇద్దరికీ 10 లక్షలు మున్సిపాలిటీ నుండి కేటాయించడం చట్ట ప్రకారం సరైనదా.రామనుపాడు నుండి ప్రతిరోజూ నీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షలు బిల్లులు చేసుకోవడం. లీకేజీల పేరుతో 15 ఫైనాన్స్ నుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి సామాను తెప్పించి అవి ఉండగానే మళ్లీ చీటీల పేరుతో పలు షాపుల్లో సామాను తెప్పించుకున్నట్లు బిల్లులు చేసుకోవడం. ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్ల పేరుతో మోటర్లు పేరుతో లక్షల లక్షలు బిల్లులు చేసుకోవడం .ఆర్డబ్ల్యూఎస్ వారు మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నా మున్సిపాలిటీ నుండి అధిక మొత్తంలో బిల్లులు పెట్టడం వెనక అవినీతి ఉందనేది సత్యం కనుక వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని అఖిలపక్ష ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ యాదవ్, బీ.జే.వై.ఎం టౌన్ ప్రెసిడెంట్ రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బోడ్డుపల్లి సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## లలిత ఎస్ ఎమ్ ఆర్ స్కై సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్ సుమన్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12( నిజం న్యూస్)రామంతపూర్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న లలిత ఎస్ఎంఆర్ వినయ్ స్కై సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 - 2026 రికార్డింగ్ ఆఫీసర్స్ రామచంద్ర రెడ్డి ప్రదీప్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అధ్యక్ష పదవి ఎన్నికల్లో ఓటర్స్ ఉండగా 105 ఓట్లతో విజయం సాధించి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యన్ సుమన్ రావు కి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రామంతపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావుని కలిసిన సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలు అవగాహన చేసుకొని క్షేత్ర స్థాయిలో పోరాటం చేసి, మాజీ మంత్రి వర్యులు శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి మార్గదర్శనంలో బిఆర్ఎస్ పార్టీ నీ సోషల్ మీడియా పరంగా గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు శ్రేణులు అందరూ క్రియాశీలకంగా వ్యవహరించాలని, బిఆర్ఎస్ పార్టీ మీద జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని చెప్పడం జరిగింది.నా

## అయోధ్య నగర్ లోని పల్లె దవాఖాన ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 12,( నిజం న్యూస్ )డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో వున్న పల్లె దవాఖాన నీ బి ఎం హెచ్ ఓ రఘు నాథ్ స్వామి తో కలిసి సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తమ సమస్యలను ఆశా వర్కర్లు తెలియజేయడం జరిగింది. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ రాణి , డాక్టర్ రమాదేవి, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ,కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బేతాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ ప్రజావాణిలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ప్రజల దరఖాస్తులను అధికారుల సమక్షంలో స్వీకరించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోమని అధికారులకీ ఆదేశాలు జారిచేసారు, ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం స్థానిక కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,

## చిన్న చర్లపల్లి పాస్టర్లకు అండగా ఉంటాం, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్ )చిన్న చర్లపల్లి నిరీక్షణ ప్రార్థన మందిరంలో చల్లపల్లి ఫాస్టెస్ట్ ఫెలోషిప్ ఎనిమిదవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు, అనంతరము ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాస్టర్లకు అండగా ఉంటామని ప్రతి క్రిస్మస్ కు తాను పాస్టర్లకు తన సొంత నిధులతో బట్టలు కుట్టిస్తానని ఆయన తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఎవరికీ ఎంబిబిఎస్ సీటు సాధించిన ఐదు సంవత్సరాల ఫీజు తానే భరిస్తానని ఆయన పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చిన పాస్టర్ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మహేష్ గౌడ్, సురేష్ బాల రాజు నయీం , లోక్ నాథ్ ,రవీందర్, వంశీ , ప్రభాకర్ ఫౌండర్ %ಡ% అధ్యక్షుడు పాల్ మరియు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కైలాసగిరి బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ ఎమ్మెల్యేలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 12,( నిజం న్యూస్) కైలాసగిరి బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి 4.డివిజన్ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లు కంటెస్టెడ్ కార్పొరేటర్లు వివిధ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు విచ్చేసి బోనాల పండుగను జయప్రదం చేసినందుకు వారికి కైలాసగిరి అసోసియేషన్ తరపున ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు

## స్వచ్ఛదనం-పచ్చదనం జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ, తృతీయ స్థానం పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్రాక్షాయని, కీర్తన



చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 12(నిజం న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సిహెచ్ ద్రాక్షాయని మొదటి స్థానాన్ని మరియు ఉపన్యాస పోటీలో 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన తృతీయ స్థానాన్ని పొందినట్లు,వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులు ద్రాక్షాయని, కీర్తన మరియు గైడ్ టీచర్ గజవెల్లి సుందర్ లను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.హెచ్ఎం జయ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం పోటీల్లో రెండు బహుమతులు ఉప్పరపల్లి విద్యార్థులు గెలుచుకోవడం సంతోషకరమని, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక పోటీలలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న టీచర్లను అభినందించారు. ప్రథమ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను జిల్లా కలెక్టర్ వచ్చేవారం నిర్వహించే కార్యక్రమంలో సర్టిఫికెట్ మరియు మెమెంటో తో సత్కరించనున్నారని తెలిపారు.అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు,ఉదయ్ కుమార్, మొగిలి, జి.సుందర్, కె.మాధవి, రమాదేవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన, ఎమ్మెల్యే మురళి నాయక్, నూతన ఆర్టీసీ బస్ సౌకర్యాన్ని ప్రారంభించారు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్ )మహబూబాబాద్ నియోజకవర్గంలోనినెల్లికుధురు మండల కేంద్రంలో రాజులకొత్తపెల్లి గ్రామం నుండి నెల్లికుదుర్ వెళ్లే నూతన ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్.ఎన్నికల్లో ఇచ్చిన మాట విధంగా రాజుల కొత్తపల్లి నుండి నెల్లికుదురు వరకు వెళ్లే నూతన ఆర్టీసీ బస్ ను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట విధంగా సోమవారం మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజలు ఏదైనా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఎలాంటి సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతున్న విషయం ఆనాడు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. గెలిసిన 7 నెలల వ్యవధిలోనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఈ బస్సును ప్రజల కోసం ఏర్పాటు చేశానన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఈ యొక్క బస్సు సౌకర్యాన్ని చక్కగా వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో నెల్లికుదుర్ ఇనుగుర్తి మండల అధ్యక్షులు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు జిల్లా యూత్ నాయకులు మండల వివిధ గ్రామాల నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ బి రైతు పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాబీమురళి నాయక్

**- విద్యుత్ విషయంలో రైతుల విషయంలో ఆజాగ్రత్త వహిస్తే చర్యలు తప్పవు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన రైతు పొలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ వారు సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోనీ లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, రైతు పొలంబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు తగు సూచనలను వివరించారు. వానకాలం ప్రారంభమైందంటే వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి. విద్యుత్ సరఫరా అవుతున్న విషయం తెలియక తీగలను, స్తంభాలను పట్టుకొని రైతులతో పాటు మూగ జీవాలు సైతం. ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నరు అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు కరెంటు విషయంలో ఏ సమస్యలు తలెత్తిన తగు డి ఈ కి ఏఈకి లేదా నా దృష్టి తీసుకెళ్లాలన్నారు .రైతుల విషయంలో విద్యుత్ అధికారులు ఎలాంటి ఆలస్యం వహించిన వారు చేసిన ఫోన్లకు స్పందించకపోయినా ఉపేక్షించేది ఉండబోదని అధికారులకు గట్టిగా హెచ్చరించారు ,ఈ మధ్యకాలంలో చాలామంది రైతులు పొలాలలో పశువులు రాకుండా విద్యుత్ వైర్లను అమర్చి వారి ప్రాణాల మీదకు వారే కొని తెచ్చుకుంటున్నారనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు, డిసిసి ఉపాధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో విద్యార్థుల పక్షాన అగ్రభాగానా నిలిచిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**- ఏఐఎస్ఎఫ్ మహబుబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలు.**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి మాగం లోకేష్, వెలుగు శ్రావణ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్)అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం మహబుబాబాద్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ , ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఉత్తర ప్రదేశ్ బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న భారతదేశంలో బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా చేసిన పోరాటాలలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమని స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి స్వరాజ్యం సాధనకై పోరాటం నిర్వహించిందని ఆ క్రమంలో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వతంత్ర అనంతరం శాస్త్రయ విద్యా విధానం అదేవిధంగా ప్రభుత్వ విద్యాకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనేక పోరాటాల నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేసిన వాళ్ళు ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు అదేవిధంగా ప్రభుత్వంలో ఉన్నత స్థాయి ఉద్యోగులుగా అనేకమంది స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు.స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం పైన వాళ్లకు చిత్తశుద్ధి లేదని అన్నారు. నూతన విద్యా విధానం అంటూ విద్యను కార్పొరేటీ కరణ, శాస్త్రీయ విలువలు లేకుండా హేతుబద్ధతలేని మూఢనమ్మకాలను పెంచి పోషించే విలువలను తరగతి పాఠ్యపుస్తకాలలో చెప్పించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరుల, పోరాటాలను తొలగిస్తుందని అన్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ సూచించినట్టు కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10% నిధులు ఇప్పటివరకు కేటాయించలేదని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వాలు అమలు చేసిన నేషనల్ ఫెలోషిప్లు రద్దుచేసి ప్రైవేటు యూనివర్సిటీలకు ద్వారాలు తెరుస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. దానిని గుర్తించిన విద్యార్థులు గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థి వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీ ఓడించాలని పోరాటాల నిర్వహించి ఓడించిందని గుర్తు చేశారు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి నియమించకుండా బడ్జెట్లో కేవలం 7.3% నిధుల కేటాయించిందని పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ దానికి భిన్నంగా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించకుండా గత ప్రభుత్వం అవలంబించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు.ఈకార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, పట్టన కార్యదర్శి వికాస్, జిల్లా నాయకులు సాయి, అర్ష, వేణు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ యాత్రలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి






నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు12(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి సూచనల మేరకు మరియు రాష్ట్ర బీజేవైఎం ఆదేశాలనుసారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో తిరంగ యాత్రలో వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని పోచమ్మ మైదాన్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు 75 అడుగుల పొడవుతో వున్నా జాతీయ జెండా తో దాదాపు 300 మంది యువతతో తిరంగ యాత్రలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం అధ్యక్షులు మరియు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నీలారపు నరేందర్ యాదవ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 12(నిజం న్యూస్ ) బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ యాదవ్ ను వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీలారపు నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులందరికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా జిల్లాలో బీసీ లను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బేతి భాస్కర్, ఓడపెల్లి రమేష్, ఆవుల పృథ్వీరాజ్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి




డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి.కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య. జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సోమవారం కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు గమనించగలరు

**చెన్నరావుపేట రిపోర్టర్ ఆగస్టు 12(నిజం న్యూస్ )చెన్నరావుపేట్ మండల ప్రజల కు విద్యుత్ మరమ్మతుల దృశ్యా 33కేవి చెన్న రావుపేట లింగగిరి ఉప్పరపల్లి ఉపకేంద్ర ల లో విద్యుత్ అంతరాయం ఉదయం 9 గంటల నుండి 11.30 వరకు ఉంటుంది విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని డి ఈ శ్రీధర్ కోరనైనది**

## చాంద్ బీ పై ఉన్న 8 లక్షల రివార్డ్ చెక్కును అందించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్) సిపిఐ (మావోయిస్ట్) పార్టీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, అలియాస్ జ్యోతక్క, వయస్సు 65 సంవత్సరాలు, మనుబోతలగడ్డ బుధరావుపేట విలేజ్ స్థానికురాలు. సీపీఐ(మావోయిస్ట్) పార్టీ సిద్ధాంతాలతో ప్రభావితురాలు అయి ఆ పార్టీలో చేరి తిరిగి సాధారణ, ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి తేదీ 19.03.2024, ప్రభుత్వ సరెండర్ కమ్-రిహాబిలిటేషన్ పాలసీలోభాగంగా,మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐపీఎస్ ఎదుట లొంగిపోవడం జరిగింది.తన పై ఉన్న 8 లక్షల రివార్డ్ చెక్కును ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో చాంద్ బి కి అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రభుత్వం యొక్కసరెండర్-కమ్-పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జానజీవన స్రవంతిలో చేరాలని మావోయిస్టు భావజాలంతో భ్రమపడిన సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన యూజీ క్యాడర్‌లందరికీ బహిరంగ అభ్యర్థన చేయబడింది. సమాజం శాంతియుత జీవితాన్ని గడపడానికి అన్ని రాకములుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## రామగుండం ఎన్సీపీ పార్టీలో.. భారీ ఎత్తున మహిళల చేరిక

రామగుండం ఆగస్టు 12, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోఎన్సీపీ పార్టీ లో మహిళల చేరికఎన్సీపీ పార్టీ మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్ ఆధ్వర్యంలో.. ప్రగతి నగర్ కు చెందిన మహిళలు ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికల కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఎన్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్, ప్రగతి నగర్ కు చెందిన మహిళలను పార్టీలో చేర్చుకోవడం జరిగిందని, మేము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యలపై పోరాడతామని మాపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్, అర్కుటి పద్మ, మేకల రాజేశ్వరి, నూనె కనుక లక్ష్మీ, గుంటి జయమ్మ, తుంగ పోచమ్మ, ఇరుకుల లక్ష్మీ, దేశబత్తుల రజిత, ఇర్ఫానా,గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర అధ్యక్షులు - పెద్దపల్లి జిల్లా,ఇంచార్జ్ - రామగుండం నియోజకవర్గం ఎన్సీపీ పార్టీ. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని పొంగులేటి మంత్రికి వినతిపత్రం



గార్ల, ఆగస్టు 12, నిజం న్యూస్:- గార్ల మండలంలోని ప్రధాన సమస్య అయిన అనేక వందల మందికి, రహదారి సౌకర్యం, కలిగిన గార్ల రాంపురం శివారులోని పాకాల ఏటి పై గల చెక్ డాంపై వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, చేపట్టి సుమారు 15 గ్రామాల ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని, వర్షాకాలంలో మూడు నెలలు రైతులు కూలీలు విద్యార్థులు అనేక వేల మంది ప్రజలు, ఇబ్బందులు పడుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేసినందున, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 11న తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. మరియు గార్ల మండలానికి తలమానికమైన గార్ల చెరువు ఆక్రమణకు గురై రైతులు, జంతువులు, నీటి కొరకు అనేక కష్టాలు పడుతున్నందున వెంటనే గార్ల చెరువు శిఖం బయటికి తీసి చెరువు నందు కలుపుతూ ప్రజలకు నీటి సౌకర్యాలు కూడా కల్పించాలని, మరియు తదితర గ్రామాల లింకు రోడ్లను ఏర్పాటు చేయాలని, తదితర మండలంలోని ప్రధాన సమస్యలపై కూడా వినతిపత్రం సమర్పించారు. హై లెవెల్ బ్రిడ్జి విషయంలో హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరుల మినిస్టర్స్ కలవడానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్యులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి, గార్ల మండలం నుండి వచ్చినటువంటి నాయకులు కార్యకర్తలతో గార్ల మండలం తో తనకు అనేక సంబంధాలు పరిచయాలు ఉన్నాయని మండల అభివృద్ధి కొరకు తన సహాయ శక్తులకు చేస్తానని ఈ మధ్యలో ఒకసారి గార్లకు కూడా వస్తానని హామీ ఇచ్చినట్లు వెళ్లినటువంటి కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ నాయకులు పుల్లూరు వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి రావూరి వెంకట్రామయ్య గుండా వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ వెంకట్ లాల్ ఆళ్ల సాంబశివరావు కొనకంచి రామకృష్ణ తాళ్లపల్లి కృష్ణ హతి రామ్ ఈరు నాయక్ ఆడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తాం - రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు12(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పల్ తండ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు బానోత్ అశోక్,దరావత్ సురేందర్ , బానోత్ అనిల్, బానోత్ అశోక్,దరవత్ ప్రవీణ్, ధరవత్ శరత్, బానోత్ రవి మరియు తదితరులకు భారతీయ జనతా పార్టీలి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్, సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని తెలియజేసారు.

# ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్) ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , (స్థానిక సంస్థల), రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ(60), ఈడీ ఎస్.సి కార్పొరేషన్ (66), జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ(23),జిల్లా పంచాయతీ శాఖ(2),జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(8), ఇతర శాఖలకు సంబంధించిన మొత్తం(188) ధరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, ఏ.డి సర్వేల్యా%శీ%డ్స్ అధికారి నరసింహమూర్తి, బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గార్ల మండల కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండా రాము గౌడ్ నియామాకం



గార్ల, ఆగస్టు 12, నిజం న్యూస్,, గార్ల మండల కాంగ్రేస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండా రాము గౌడను మహబుబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డిసిసి) భరత్ చంద్రా రెడ్డి, నియమించారు. సంబందించిన నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాము గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా రాము గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టిలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకుగా ను, గుర్తించి, తనపై నమ్మకంతో విశ్వాసం తో బాధ్యతను అప్పగించిన మహబుబాబాద్ జిల్లా డిసిసి ప్రసిడెంట్, భరత్ చంద్రా రెడ్డి పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానుకోట ఎంపి పోరిక బలరాం నాయక్ కు, ఇల్లందు శాసన సభ్యులు, కోరం కనకయ్య, గార్ల మండల కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులకు, మండల మాజీ ప్రజాప్రతినిధులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు అర మరికలు లేకుండా, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల రాము గౌడ్ తెలిపారు.

# మోడల్ బ్యాంకు కార్యశాల నిర్వహిస్తున్న కామర్స్ విద్యార్థులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్) మహబూబాబాద్ శివారు అనంతారం మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్ కామర్స్ విద్యార్థులు మోడల్ బ్యాంకు ను తయారు చేసి అందులో వారే సిబ్బంది గా వ్యవహరించారు .సహ పాఠ్యాంశంలో భాగంగా కృత్య ప్రదర్శన చేసి విద్యార్థులు అలరించారు. ఈ ప్రదర్శనను వీక్షించడానికి పాఠశాలలో 6 నుండి 11వ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చూసి బ్యాంకు వల్ల లాభాలు విధులు, ఏటీఎం, ఆన్లైన్ బ్యాంకింగ్, ఏ విధంగా ఉపయోగపడతాయో అనే విషయాన్ని గ్రహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా విద్యార్థులు వివిధ నైపుణ్యాలను సాధించడం జరిగింది. దీనికి గైడ్ టీచరుగా టి. సతీష్ కామర్స్ లెక్చరర్, ఒకేషనల్ టీచర్ జి. శ్రీనివాస్. వ్యవరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.అమరావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కు బర్తిడే విషెస్ తెలిపిన మంత్రి కెటిఆర్, అధ్యక్షుడు ఆగయ్య



తంగళ్లపల్లి, ఆగస్ట్,12, (నిజం చెపుతాం) మాజీ మంత్రి కేటీ రామారావు సోమవారం సిరిసిల్ల నియోజక వర్గ పర్యటనలో భాగంగా సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి కెటిఆర్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యలు స్వీట్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేశారు. వారి వెంట సీనియర్ నాయకులు పడిగల రాజు, మిట్టపెల్లి జవహర్ రెడ్డి, కందుకూరి రామ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతయే... మా మొదటి ప్రాధాన్యత...

**- సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి**

**- ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి**

**- జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో మహిళల భద్రతే తమ మొదటి ప్రాధాన్యత అని జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆదేశానుసారంగా మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అప్డేటెడ్ జూనియర్ కాలేజ్ అండ్ స్కూల్ లోజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహనకార్యక్రమంలోవిద్యార్థులకు మహిళా రక్షణ షీ టీమ్స్ , ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మాట్లాడుతూ, విద్యార్థిని ,విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు యువతలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా సంప్రదించలేనివారు షి టీం నెంబర్ 8712656935 ,7901142009 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అగైత్యాలు, ఆర్థిక నేరాలు సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు.విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడితే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. చదువుకునే యుక్త వయసులోయువతప్రలోభాలకు ,ఆకర్షణలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రులకు కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని గౌరవిస్తూ వారి యొక్క కలలను నెరవేరుస్తూ,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ డిఎస్పి తిరుపతి ,మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ,షీ టీం ఎస్ఐ సునంద , షీ టీం సిబ్బంది, భరోసా టీం జయశ్రీ, పోలీస్ కళాజాత బృందం, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అప్డేటెడ్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుజాత మేడం వారి యొక్క అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కేసముద్రం విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బయ్యారంలో మద్యం మాఫియాకూ ఆబ్కారి శాఖ అధికారుల అండ...!




బయ్యారం :ఆగష్టు. 12.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ మారి మధ్య వ్యసన పరులను అడ్డంగా దోపిడీ చేస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు..ఒక సామాన్యుడుకి వైన్ షాపులో దొరకని కింగ్ ఫిషర్ బీర్లు బెల్ట్ షాపులలో 50 రూపాయలకు బెల్టు షాపులలో ఎక్కువ దొరకడం ఏమిటని జనం ప్రశ్నిస్తున్నారు.షాపులో లేనప్పుడు మరి బెల్ట్ షాపులకు ఎక్కడ నుండి మద్యం వస్తుంది .ఎక్కువ ధరలకు వారికి విక్రయాలు చేస్తున్నారని అనుకుంటే పొరపాటే, సిండికేట్ వైన్ ని?ర్వహకులు రెండు ,మూడు బెల్టు షాపులను ఏజేంట్లుగా పెట్టుకొని అన్ని రకాల మధ్యాన్ని అమ్ముకోవడానికి దారులు తీశారు. ఈ తతంగం అంతా ఆబ్కారి శాఖా కనుసన్నల్లోనే మద్యం వ్యాపారం జరుగుతుందని, మద్య%శీ% కొనుగోలు దారులు ఆరోపిస్తున్నారు. దీనితో వైన్ షాపులలో మద్యం ఎమ్ ఆర్ పి ధరలకు దొరకక ,బెల్టు షాపులలో కొనలేక మద్యం దారులు గుడుంబా వైపు మల్లుచున్నారు.ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం వెనుక పెద్ద మతలబే ఉందని పలువురు బహిరంగంగా నే ఆబ్కారి శాఖ పనితీరుపై మండి పడుతున్నారు.ఆబ్కారి శాక మద్యం వైన్ షాపులకు ఎంత వస్తుంది.ఎంత మేర షాపులలో నిల్వ ఉందని స్టాక్ చూసే అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం పై సిండికేట్ మద్యం డాన్ తన తయారీ చేస్తున్నా నాసిరకం స్పిరిట్ మండలానికి బెల్టు షాపులలో కి విక్రయం చేస్తున్నట్లు మద్య పాన ప్రియులు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంభందిత అధికారుల మౌనం వెనుక మతలబు ఏమైఉంటుందో మద్యం దారులు ,ఆబ్కారి శాక తెలుపాల్సి ఉంది.

# విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా విద్యుత్ అధికారి నరేష్**

**- సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ పంపిణీ**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 12 నిజం న్యూస్ విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూర్ డివిజన్ పరిధిలోని డోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాల పల్లి, నర్సింహుల పేట మండలాలకుచెందిన విద్యుత్శాఖ ఓ అండ్ స్టాఫ్ తో విద్యుత్ ప్రమాదాల పై ,పొలం బాట ,విద్యుత్ అంతరాయల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.మరిపెడ పట్టణం లో ఓ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో ఎస్ ఈ పాల్గొని మాట్లాడారు.విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి. తగిన సూచనలు ,ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు గురించి వివరించారు.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.విద్యుత్ సిబ్బంది గ్రామ గ్రామానా రైతులకు, ప్రజలకు విద్యుత్ ప్రమాదల జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనలు చేస్తూ అవగహన కల్పించాలన్నారు. అనంతరం సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ లను అందజేశారు. మరిపెడ లో పొలం బాట కార్యక్రమంలో రైతుల తో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డి ఈ మధు సుధన్, మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి,నెల్లికుదురు ఏడిఈ పాపిరెడ్డి, ఏఈ లు,,సబ్ ఇంజనీర్ లు ,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు,ఏ ఎల్ ఎం లు,జె ఎల్ ఎం లు విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.

# కుల గణన చేపట్టిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయించాలి

**- జిల్లా కలెక్టర్ కి ప్రజా సంఘాల వినతి:**



రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్, ఆగస్ట్12, (నిజం చెపుతాం) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల గణణ చేపట్టిన తరువాతే స్థానిక సంస్థల రిజర్వేషన్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్, నాయక్ బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒకే రకమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని అనేక గ్రామాలలో 50 నుంచి 60 శాతం ఓట్లు ఒకే సామాజిక వర్గం ఉన్నప్పటికీ ఆ వర్గానికి ఇంత వరకు రిజర్వేషన్లు కేటాయించకుండ అక్కడ జనరల్ రిజర్వేషన్ కేటాయింపుల వల్ల ఆర్థిక పలుకుబడి ఉన్న వ్యక్తులు ఆధిపత్యం ఉన్న కులాలు ఆర్థిక బలంతో సర్పంచ్ లుగా గెలుస్తున్నారని, ఇదే తంతు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల రిజర్వేషన్లలో జరుగుతుందని, దీని వల్ల ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా అంద వలసిన ఫలితాలు అందలేక రాజకీయంగా వెనుక బడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ లంత ఏకం అయి ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సన్నీ, క్రాంతి, దినేష్, వంశి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు:




తంగళ్లపల్లి, ఆగస్ట్12, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో 010 పద్దు ద్వారా ప్రతి నెలా వేతనాలు ఒకటవ తేదీ నాడు చెల్లించాలని, ప్రమోషన్స్ ట్రాన్స్ఫర్స్ చేయాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎ. చంద్రశేఖర్, కె. బాలరాజు, జి. అంజయ్య, ఎన్. శోభారాణి, ఎ. రేణుక, ఎ. జ్యోతి, వై. సరిత, ఎన్. ప్రభాకర్, ఎ శివకుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, ఇన్ చార్జ్ డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మహ్మద్ గౌస్ పాషాను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారలు



స్టేట్ బ్యూరో, ఆగస్టు 12, (నిజం న్యూస్)పై అధికారుల ఆదేశాల మేరకు గత మే నెల 28 న మహబూబాబాద్ ఆర్టీవో ఆఫీస్ పైముకుమ్మడిగా తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు.అప్పటి తనిఖీలో డిటీవో దగ్గర పనిచేస్తున్న పర్సనల్ డ్రైవర్ మరో వ్యక్తి వద్ద దొరికిన 65 వేలు..సెల్ ఫోన్.సెల్ ఫోన్ ఆధార ప్రకారం..డిటీవో మహ్మద్ గౌస్ పాషా 2 కోట్ల 97 లక్షల 38 వేలు లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు.మహబూబాబాద్ డిటివో గౌస్ పాషా తోపాటు మరొ ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అరెస్ట్ చేసి వరంగల్ ఏసీబీ కోర్టుకు తరలించిన ఏసీబీ అధికారలు.పరారీలో మరో ఇద్దరు.

# దివ్యాంగ సమితి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్, ఆగస్ట్12, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల స్థానిక కలెక్టరేట్ సెల్లార్లో జిల్లా దివ్యాంగ సమితి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా మాదాస్ రాజేష్, ప్రధాన కార్యదర్శిగా మంగళరావు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల నరేష్, జిల్లా ఉపాధ్యక్షునిగా కాసారాపు పర్శరాములు, చెట్టియార్ మన్మోహన్, యెల్లే హరిప్రసాద్, కోశాధికారిగా గాజర్ల రవి, సహాయ కార్యదర్శిగా ఎనగందుల రాజు, లక్ష్మన్, గౌరవ అధ్యక్షునిగా గోకికార్ రాము, ముఖ్య సలహా దారుగా మరాఠీ తిరుపతి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు రంగు లక్ష్మిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాదాసు రాజేష్ మాట్లాడుతూ, దివ్యాంగులకు ఎల్ల వేళలా ముందుండి దివ్యాంగుల సమస్యల కోసం పోరాటం చేస్తానని, దివ్యాంగులకు దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ పథకాలను దివ్యాంగులకు అందే టట్టు దివ్యాంగులతో పంచు కుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు బొద్దులు రవి, బాలచందర్, సాయి కుమార్, మోరం శెట్టి వినయ్, పర్శరాములు, ఆంజనేయులు, శ్రీకాంత్, శాంతి స్వామి, నర్సన్న, వి. శ్రీనివాస్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం



తంగళ్లపల్లి, ఆగస్ట్12, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేటలో మాదిగ కుల బంధువుల, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లారం చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ, ఏబిసిడి వర్గీకరణ సాధించు కోవడం చాలా హర్షనీయం, ఈ వర్గీకరణను సాధించు కోవడమే కాకుండా వర్గీకరణ ప్రతి ఫలాలను ప్రతి మాదిగ ఉప కులాలకు క్రిమిలేయర్ ను వర్తింప జేస్తూ, సంపన్న వర్గాలకు కాకుండా ప్రతి ఒక్కరికి అందేలా అన్ని ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అదే విధంగా మహా జన నేత మంద కృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణను సాధించుకొని ఢిల్లీ నుండి హైదరాబాద్ కు ఈనెల 13వ తారీకు హైదరాబాదులో అడుగెడుతున్న సందర్భంగా ప్రతి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అయనకు ఘన స్వాగతం పలకాలనీ, ప్రతి ఊరి నుండి డప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా స్వాగతం తెలపాలని, ప్రతి ఊరి నుండి ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ పసుల కమలాకర్ మాదిగ, సర్పంచ్ నీరటి బాబు, చెదల దేవయ్య, సుమన్, రాకేష్, రాజనర్సు, రాజయ్య, కత్తెర శంకర్, లక్ష్మణ్, ఎల్లయ్య, చందు, దేవయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, చింటూ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ మృతదేహానికి నివాళ్ళు

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్**



మాడ్గుల ఆగస్టు 12 (నిజం చెపుతాం) : తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కుమార్ యాదవ్ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు విజయ్ కుమార్ రెడ్డి,రాములు,బోస్ వెంకటయ్య,లింగం గౌడ్, నాయకులు జంగయ్య గౌడ్,శేఖర్ యాదవ్,యాదయ్య యాదవ్,రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



శేరిలింగంపల్లి, 12 ఆగష్టు ( నిజాం చెపుతాం ):- ఈరోజు ఆజాది కా అమృత్ మహొత్సవ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్, నానక్ రామ్ గూడా గ్రామంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ లో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తై 78 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ మన దేశం మన జెండా నినాదంతో ప్రతి ఇంటిపై మన దేశ గౌరవం,మన జెండా ఎగరాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో రూపొందించారని అన్నారు, మన దేశంలోని ప్రతి పౌరుడు మన జాతీయ జెండాను మొబైల్ వాట్స్ ఆప్ స్టేటస్ లలో, ఫేస్బుక్ , ఇన్స్టాగ్రాం ,ఎక్స్ మరియు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో జాతీయ జెండాను ప్రమోట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసంత్ యాదవ్, హనుమంత్ నాయక్, మీన్ లాల్, వరలక్ష్మి, శివాసింగ్, వినితా సింగ్, గోపాల్, కిషన్ , రంజిత్, సీతా, కవితా భాయి, సంకేశ్, బబ్లూ,నరసింహ, ప్రకాష్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బోనాల పండుగ సందర్భంగా తొట్టెల కార్యక్రమం నిర్వహించిన గుంజి వాసు



శేరిలింగంపల్లి, 12 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లోని ఆదర్శనగర్,నెహ్రూ నగర్లలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగం పంచుకొని తొట్టెల కార్యక్రమాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజి వాసు పోతురాజుల విన్యాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఉదయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మహిళా భక్తులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో తొట్టెల కార్యక్రమాన్ని పోతురాజుల విన్యాసాలతో నిర్వహించి పురవీధుల గుండా తిరుగుతూ బ్యాండ్ మేళాలతో మాతకు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంచి వాసు అభిమానులు. కుటుంబ సభ్యులు,మల్లేష్,నరహరి ·గిరి,రఘు,శివ అభిమానులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దేశంలోని ప్రముఖ ఐఐటీల్లో సీట్లు సాధించిన మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్.**





మహేశ్వరం, ఆగస్టు 12 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న ఎంపీసీ విద్యార్థులు మునావత్ సిద్ధు, కాట్రావత్ శివ అనే ఇద్దరు విద్యార్థులు ఐఐటి జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నతమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనివర్సిటీలలో సీట్లు సాధించారు. మునావత్ సిద్ధు అనే విద్యార్థి త్రిపుర రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీ అగర్తల యందు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు. కాట్రావత్ శివ అనే విద్యార్థి మణిపూర్ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీ ఇంఫాల్ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ మహేశ్వరం విద్యార్థులు ప్రముఖ యూనివర్సిటీలలో సీట్లు సాధించి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ భవిష్యత్తులో వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా సబ్జెక్టుల్లో శిక్షణిస్తూ విలువైన సూచనలు ఇస్తూ మరియు సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ధనుంజయ్ అభినందించారు.

# ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నియమించాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**



మహేశ్వరం, ఆగస్టు 12 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికులు సూరం గుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తుక్కుగూడ ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో ఏఐటియుసి యూనియన్ జెండా ఆవిష్కరణ చేసు కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా బి. సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం 1988లో రోడ్డు రవాణా చట్టం తీసుకురావడం జరిగిందనీ అప్పుడున్నటువంటి ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్, ఆటో డ్రైవర్లకు వెసులుబాటుగా ఉండే విధంగా చలాన్లు తక్కువలో ఉండేదనీ ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 2019 నూతన రోడ్ రవాణా చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ అన్నారు. ఈ యొక్క చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే ఏ ఒక్క డ్రైవర్ కూడా రోడ్డు మీద నడిపే పరిస్థితి ఉండదనీ తెలిపారు .ఈ చట్టాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ అన్నారు. ఆటో డ్రైవర్లకు భవన నిర్మాణ కార్మికులకు ఏ విధంగా అయితే సంక్షేమ వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందో అదే విధంగా ఆటో డ్రైవర్లకు క్యాబ్ డ్రైవర్లకు వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లకు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందనీ ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తామని చెప్పినటువంటి సంవత్సరానికి 12,000 వెంటనే ఇవ్వాలన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే కట్టాలన్నారు. 60 సంవత్సరాలు నిండినటువంటి ఆటో డ్రైవర్లకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇల్లు లేనటువంటి డ్రైవర్ల అందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, వనంపల్లి జైపాల్ రెడ్డి, చందు యాదవ్, నరేందర్, సురేష్, లాలు నాయక్, రాజు, భాను, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసమే 'హర్ ఘర్ తిరంగా'



చేవెళ్ల, ఆగస్టు 12 (నిజం న్యూస్) : దేశ సమగ్రత కోసమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం చేపట్టి, ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి బీజేపీ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమ ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీజేవైఎం చేవెళ్ల మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరూ వారి వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగర వెయ్యాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయభావనే అత్యుత్తమమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి అంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,అడెల్ల శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, వైభవ్ రెడ్డి, అల్లవాడ కృష్ణ, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు కావ్య కృష్ణ గౌడ్, పద్మ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, అంగరవెల్లి రాజు, ప్రవీణ్ రెడ్డి అబిలాస్ బాబు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్, నితీష్ రెడ్డి, ప్రకాష్, బాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జయసింహా రెడ్డి, రుషిగౌడ్, బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించండి





**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

చేవెళ్ల, ఆగస్టు 12 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో ఆ కళాశాల విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో కళాశాల వరండాలో దుమ్ము, దూళి నిండిపోతుందని, భోజనం చేసే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు, ముఖ్యంగా విషాసర్పాలు, క్రిమి కీటకాలు కళాశాలలోకి ప్రవేశిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారని తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు. అనంతరం ఆ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు వివేకానంద, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ అఖిల, పూజిత, ప్రవళిక, అశ్విని, అలాగే శ్రీ చైతన్య స్కూల్ కమిటీ అధ్యక్షుడిగా వినయ్, కార్యదర్శిగా మనీ ప్రసాద్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి గణేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ మహిళ కానిస్టేబుల్ దౌర్జన్యం...



ఎల్ బీ నగర్ నిజం చెపుతాంప్రతినిధి ఆగస్టు 12:ఎల్ బీ నగర్ వనస్థలిపురం కమల్ నగర్ రోడ్డు నెంబర్ 8లో ఉన్న తమ చిన్న కుమారుడు నీల సాయి కృష్ణ పేరుతో ఉన్న 150 గజాల ఇల్లును మా కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా అమ్ముకోవడం జరిగిందని, తమ ఇంట్లో గత కొంత కాలంగా ఉంటున్న మా చిన్నమ్మ కూతురు రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న యు. రాజేశ్వరి కానిస్టేబుల్ ని పలు మార్లు ఇల్లు కాళీ చేయాలనీ కోరినా కానీ కాలిచేయకపోగా మాపై దాడులు చేయడమే కాకుండా స్తానిక పోలీస్ స్టేషన్ లో అక్రమంగా తమపై అక్రమ కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, నాకు ఉన్నత అధికారుల మద్దతు ఉంది నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతుందని బాధితులు కావాలి నిర్మల, భర్త రాములు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబం సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ తాము తమ ఇంటిలో ఉంటున్న కానిస్టేబుల్ రాజేశ్వరి తమ ఇంట్లో ఉంటూ కాళీ చేయకపోగా తమపైనే దాడులకు పాల్పడుతూ, బెదిరింపులతో తీవ్ర ఇబ్బందులు పెడుతుందని స్తానిక పోలిసస్ స్టేషన్ లో పిర్యాదు చేసినా కానీ పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు ఒక న్యాయం అధికారులకు ఒక న్యాయమా బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగం లో ఉండి తమ ఇల్లును కబ్జా చేయాడానికి ప్రయత్నం చేయడం ఎంత వరకు సమం జసన్నారు. చేతిలో అధికారం పై అధికారుల అండదండలు ఉంటే ఏదైనా చేయవచ్చా అని ప్రశ్నిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్ద మోరపెట్టుకున్నా కానీ రాజేశ్వరి పై కేసు పెడితే కేసు కూడా నమోదు చేయడం లేదని తెలిపారు. ఇప్పటి కైనా పై అధికారులు తక్షణమే స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిచో తమకు చావే శరణ్యమని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.

# ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి చెక్కులు

**- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**- నందిగామ మండలం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. 34 మంది లబ్ధిదారులకు రూ. 34 లక్షల 3,944 చెక్కులు అందజేత**





నందిగామ,12 ఆగస్టు (నిజం చెపుతాం)ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందిగామ మండలానికి సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 34 లక్షల 3, 944 రూపాయల కళ్యాణ లక్ష్మి, చెక్కులను తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ గుండాల సాములయ్య ఆధ్వర్యంలో వెంకమ్మగూడ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద ఇందిరమ్మ బండ లక్ష్మమ్మ చెక్కులను తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మండల అధ్యక్షులు జంగ నర్సింలు ఎంపిటిసి కుమార్ గౌడ్ డిప్యూటీ సర్పంచ్ మధు గౌడ్ నందిగామ మండల అధ్యక్షులు ఎన్.ఎస్.యు.ఐ దేవేందర్ గౌడ్ మొగిలిగిద్ద చంద్రుడు పాల్గొన్నారు

# అంటు వ్యాధులు ప్రబల కుండా చూడు తల్లి

**- మహేశ్వరం మండలంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 12 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి అంటు వ్యాధులు గ్రామాల్లో ప్రబలకుండా గ్రామదేవతలు కాపాడాలని అన్నారు. బోనాల ఉత్సవాల్లో అందుకే అమ్మవారికి మొక్కులు చెల్లిస్తామని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణా నాయక్, కాకి ఈశ్వర్, గదగూటి జంగయ్య, నరసింహ, రాజు నాయక్, శ్రీకాంత్ మహేశ్వరం, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 12 నిజం, న్యూస్ ప్రతినిధి: కందుకూరు మండలం బైరగూడలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ మాతృమూర్తి పోచమ్మ పరమపదించారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 12 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి. మీర్ పేట్ జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కందుకూరు మండలం పరిధిలో మంజూరైన 66 సీఎంఆర్ఎఫ్ చెక్కులు రూ. 17,50,000/- లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వంలో నిరుపేదలకు తగినంత సహాయం అందడం లేదు అని అన్నారు. నిరుపేదలు మాత్రమే వినియోగించుకునే సీఎంఆర్ఎఫ్ లాంటి పథకాన్ని చిన్నచూపు చూడకుండా ఇంకా ఎక్కువ నిధులు కేటాయించి పేదలకు న్యాయం చెయ్యాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల్ పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి, గంగాపురం లక్ష్మీనరసింహ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు సురసని రాజశేఖర్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెగనాథ్ రెడ్డి మాజీ సర్పంచులు రామకృష్ణరెడ్డి, గోవర్ధన్, కాకి దశరథ, జ్యోతిచంద్రశేఖర్, నందీశ్వర్ ,మాజీ ఎంపీటీసీలు ఇందిరదేవేందర్, మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



రాయికల్ ఆగస్టు 12:రాయికల్ వ ు ం డ ల % శీ % లో ని కిష్టంపేట,కుమ్మర్ పల్లి, ఆయోధ్య, గ్రామాలలో సోమవారం రోజున ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవా బస్తీలలో పురుషులకు, మహిళలకు, పిల్లలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మ జాగరణ ప్రముఖ్ తిరుకోవెల సురేందర్ మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే రక్షణ, బాధ్యత లేదా సంరక్షణ యొక్క బంధం అని అన్నారు. ఈ రక్ష ఇంటింటికి వెళ్లాలన్న సంకల్పంతో ప్రతి ఇంటికి వెళ్లి ఈ రాఖీలను కడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో శీలం సంతోష్, పాలికా శేఖర్, పడాల శ్రీనివాస్, అయోధ్య నుండి పసుపునూరి శ్రీనివాస్, కిష్టంపేట్ నుండి భోగ హరికృష్ణ, సిరిపురం సురేష్, ఆడెపు సురేష్, మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు.